### ఆత్మసంబంధమైన కట్టడపు రాయి నెం. 109

# కేవలము క్రీస్తును లోనికి తీసుకొనుము అది మిగిలినవాటన్నిటిపట్ల శ్రద్ధవహిస్తుంది.

## Just Get Christ in the Heart; It will take care of the Rest

"...రాతిపలకమీదగాని సిరాతోగాని వ్రాయబడక, మెత్తని హృదయములు అను పలకల మీద జీవముగల దేవుని ఆత్మతో, మా పరిచర్య మూలముగా వ్రాయబడిన క్రీస్తు పత్రికయైయున్నారని మీరు తేటపరచబడుచున్నారు". (2 కొరింధీ 3:16). దీనిని గూర్చి దేవునియొక్క ప్రవక్త ఏమిచెప్పియున్నాడో వినండి:

గత సోమవారము సరిగ్గా నేను నాయొక్క జన్మదినమును దాటియున్నాను, మరియు నాకు ఏబదియైదు సంవత్సరములు, మరియు మీకు తెలుసా, బ్రెన్హాం కుటంబము ఎన్నడూ ఆ కుటుంబములో చేరమని నన్ను అడుగలేదు. నేను ఒక బ్రెన్హాంగా పుట్టియున్నాను. మరియు అలాగునే మనము క్రైస్తవులమైయున్నాము. యేసుక్రీస్తు యొక్క పునరుద్ధానశక్తి ద్వారా మనము ఒక క్రైస్తవుడిగా జన్మించి యున్నాను, మరియు నూతన జన్మద్వారా మనము క్రైస్తవులమైయున్నాము (యోహాను 3:1-8). అది మనలను క్రొత్తజీవులుగా చేస్తున్నది (గలతీ 6:15-16). మనయొక్క పాతస్వభావముతో మనము ఎన్నడూ క్రైస్తవులముగా యుండలేము. ఆ కారణమును బట్టియే ఈ దినమున అనేకమంది. వారికి ఇష్టము వచ్చిన ఏ జీవితమునైనా జీవిస్తూ, తమ్మును తాము క్రైస్తవలమని పిలుచుకొను చున్నారు. తిరిగి జన్మించిన అనుభవాన్ని వారు ఎన్నడూ పొందలేదు, అదే నిన్ను మార్చివేయు ఎ ఒక అనుభవము, తె॥త॥ దారుడు, ఆ పాతజీవితమును బయటకు తీసివేసియున్నది, అది ఒకవిధముగా ఒక మనిషిలో నుండి ఆ చెడిపోయిన రక్తమును తీసివేసి, క్రొత్త రక్తమును అతనిలోనికి ఎక్కించినట్లుగా యున్నది, విశ్వాసిలోనికి క్రీస్తుయొక్క జీవమును ఎక్కించుటయై యున్నది. అప్పుడు అతడు ఒక నూతనసృష్టిగా మారతాడు. (2 కొరింధీ 5:17). అతడు ఒక నూతన సృష్టియైయున్నాడు. (1)

గుర్తుంచుకోండి. బైబిలు చెప్పియున్నది, "మనుషులందరిచేత మీరు చదవబడు సజీవమైన పత్రికలైయున్నారు". (2 కొరింధీ 3:2), ఇప్పుడు అనేకమంది ప్రజలు

బైబిల్‌ను చదువరు. అయితే దేవుడు మిమ్ములను ఒక సజీవమైన ప్రాతినిధ్యముగా మిమ్ములను తయారుచేసియున్నాడు. మీరు నడుచుచున్న అక్షరమై యున్నారు. క్రీస్తును మీలో కలిగినవారై తప్పక నడుచుచున్న ఒక బైబిలై యున్నారు, మీరు తప్పక నడుచుచున్న దేవుని వాక్యముగా యున్నారు. మరియు నీవు ఒక క్రైస్తవుడవని చెప్పుకొనుచూ మరియు ఆలాగు లేనప్పుడు, అనేక ఆత్మలను, తప్పుగా నీ ప్రభావము ద్వారా వారిని ప్రక్కకు నడిపినందుకు, ఆ తీర్పు దినమున నీవు దేవునికి లెక్క చెప్పవలసి యున్నది.

మనిషి తప్పక చనిపోవలెనని మనము ఎరుగుదుము, మరియు దాని తరువాత తీర్పు యున్నది (హెబ్రీ 9:27-28). మరణము ఒక కఠినమైన విషయము కాదు. అయితే కఠినమైన విషయం ఏమనగా అది మరణం తరువాత తీర్పుయైయున్నది (తె॥త॥ దారుడు) అదే చెడ్డ భాగమైయున్నది. మరియు అదే నీ జీవితముతో నీవు అక్కడ చేసియున్నది, ఎలా నీవు ఇతరులను ప్రభావితము చేసినావో ఆ దినమున నీవు దానిని బట్టి దేవునికి జవాబు చెప్పవలసియున్నది. (2 కొరింథీ 5:10,11).

మనము ఎంతగా, తప్పక ప్రతి భారమును మరియు మనలను సుళువుగా చిక్కులు పెట్టు ప్రతి పాపమును ఎలా ప్రక్కనపెట్టి, విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించు వాడునైన యేసుక్రీస్తువైపు చూచుచు, ఎవరో ఒకవ్యక్తివైపు చూచుటకాదు, ఒక సంఘశాఖ వైపు చూచుటకాదు, ఒక ఆచారమువైపు చూచుటకాదు, మన ముందుంచబడిన పందెములో ఎలా ఓపికగా పరుగెత్తవలసియున్నదో (2 కొరింథీ 5:10,11) (2)

మోసపోవద్దు, ఇప్పుడు దీనిని మీరు లోతుగా పరీక్షించుకొనుట మంచిది. చూడండీ, “బాగున్నది. దానిని చేయుట అది నన్ను దోషిగా ఖండించదు. మరియు ఇది చేయుట నన్ను దోషిగా ఖండించదు మరియు అవి చేయుట నన్ను దోషిగా ఖండించదు అని నీవు చెప్పుకుంటూ ముందుకు వెళ్ళినట్లయితే”. లోక సంబంధమైన కార్యములు? ఇప్పుడు, కొంచెము నేను నిన్ను గాయపర్చబోతున్నాను, నీ ఈకెలను మరొక మార్గంలో వెనుకకు లాగుచున్నాను. కానీ అది ఒక నిశ్చయమైన ఋజువై యున్నది, అదేమనగా నీవు ఎన్నడూ క్రీస్తుతో యుండియుండలేదు. నీవు ఎన్నడూ

తిరిగి జన్మించి యుండలేదు. "లోకమును కానీ లోకములో వున్నవాటిని కానీ ప్రేమించువానిలో కనీసము దేవుని ప్రేమయుండదు". (1 యోహాను 2:15-17).

ఇప్పుడు, నీవు తప్పక దానిని మానివేయవలసియున్న కారణమున, నీవు దానిని చేయుట మానివేసినపుడు, ఇది మరియు అది చేయుట మానివేసినపుడు, దాని గురుతు ఏమనగా నీవు ఇంకనూ అక్కడకు రాలేదు. ఆ కార్యము నీలో చనిపోయినపుడు, మరియు దానియొక్క స్వభావము నీలో నుండి దూరముగా వెళ్ళిపోయినపుడు, అక్కడ మరొక వ్యక్తియున్నాడు మరియు అది మాత్రమే దానిని ఉత్పత్తిచేస్తుంది... క్రీస్తులోయున్న పరిశుద్ధాత్మ నీలోయుండి క్రీస్తు వంటి జీవితమును నీలో ఉత్పత్తిచేస్తుంది. నీవు చేయునది ఏమియూ లేదు; అది ఆయన చేసినదియే. ఆయన దానిని జగత్తుపునాదికి ముందే ఎన్నుకొని యున్నాడు. (3)

పరిశుద్ధాత్మ యొక్క స్థానములో, ఏ ఉద్రేకమును మరియు మరి ఏదైననూ దానికి బదులుగా తీసుకొనుటకు ప్రయత్నము చేయవద్దు. కొత్త జన్మ వచ్చినపుడు, నీవు మార్పు చెందియున్నావు. మోహాను 3:1-8) నీవు దానిని ఋజువు చేయుటకు నీవు ఏదియూ చేయవలసిన పనిలేదు! నీ జీవితమే దానిని రుజువు చేస్తుంది. నీవు నడుచుచుండగా, నీ ప్రేమ, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, దీనత్వము, సహనము, నీవు అదే అయివున్నావు. (గలతీ. 5:22, 23), మరియు సర్వ ప్రపంచము నీలో క్రీస్తుయొక్క ప్రతిబింబమును చూస్తుంది. (తె॥తే॥దారుడు) (4)

మనము గొప్ప వాటికొరకు ఎదురుచూడవద్దు. మన జీవితములో క్రీస్తు కొరకు మనము ఎదురుచూద్దాము. మనము దీనత్వము కొరకు ఎదురుచూద్దాము. చూడండి? (రోమా 12:16) (5)

మనము చేయు సమస్త కార్యములలో ఎల్లప్పుడూ తప్పక క్రీస్తును ప్రతిబింబిద్దాము. (6)

"మీలో వున్నవాడు లోకములో వున్నవాటికంటే గొప్పవాడు" (1 యోహాను 4:4). నీలో వున్న ఆ గొప్పదేమిటి? అది క్రీసైయున్నాడు, అభిషేకించబడిన వాడు!

క్రీస్తులో వున్న దేవుడు నీలో వున్నాడు. (8)

పరిశుద్ధాత్మయే మరొక రూపములో వున్న క్రీస్తెయున్నాడు. అది నిజము (7) అలాగైతే ఆయన నీలో వున్నప్పుడు ఇక ఎంతమాత్రము నీవు జీవించుటలేదు! అది నీలో జీవించుచున్నది ఆయనే (గలతీ 2:19-21), చూడండీ? దానిని గూర్చి నేను ఏమి చేయవలెనో అనునది యిక నీ ఆలోచనకాదు! దాని గూర్చి ఆయన ఏమి చెప్పాడో.. అది అదే యై యున్నది. చూడండీ? అలాగైతే ఆయన నీలో వున్నట్లయితే, పరిపూర్ణముగా ఆయన ఏమి చెప్పియున్నాడో ఆయన దానిని కాదనలేదు. కానీ ఆయన ఏమి చెప్పియున్నాడో దానిని ఆయన నిలబెట్టుకుంటాడు, ఆయన తప్పిపోడు, ఆయన సత్యమై యున్నాడని ఆ వ్యక్తి ద్వారా రుజువు చేసుకొనుటకు, ఆ వ్యక్తిని కనుగొనుటకు ఆయన ప్రయత్నము చేయుచున్నాడు.

అలాగైతే రోగులు యొక్క స్వస్థతను గూర్చి ఏమిటి? మళ్ళీ చూడండి? మీలో వున్నవాడు మీ రోగము కంటే గొప్పవాడైయున్నాడు. చూడండీ? ఏలయనగా అది ఒక ఆటంకమైయున్నది, రోగమే దేవునియొక్క చట్టములను ఆటంకపరు చుచున్నది. స్వస్థపరచు వానికంటే మరియు సృజించువానికంటే నీ జీవిత ప్రణాళికను ఆటంకపరచుచున్న దెయ్యము కంటె నీలో యున్నవాడు గొప్పవాడై యున్నాడు. (1 పేతురు 2:21-24).

అయితే మీలో యున్నవాడు క్రీస్తె వున్నాడు. మరియు క్రీస్తు మీలో వున్నట్లయితే, క్రీస్తు మీలో జీవించుచున్నట్లైతే నీవును క్రీస్తుయొక్క కార్యములను చేస్తావు. ఆయన ఆ రీతిగా చెప్పియున్నాడు, యోహాను 14:12, "నా యందు విశ్వాసముంచు వాడు నేను చేయు క్రియలు అతడునూ చేస్తాడు". నీవు క్రీస్తులో వుండి వున్నట్లయితే, లేక క్రీస్తు నీలో జీవించుచున్నట్లయితే... అప్పుడు క్రీస్తు వాక్యమై యున్నాడు. అది నిజమేనా? మరియు వాక్యము ఆయన ప్రవక్తల యొద్దకు వస్తుంది. (ఆమోసు 3:7). చూడండీ? క్రీస్తు నీలో జీవించినట్లయితే, క్రీస్తు యొక్క క్రియలు నీ ద్వారా చేయబడతాయి, క్రీస్తు యొక్క జీవము నీ ద్వారా జీవిస్తుంది. ఆయన చేసిన క్రియలు, ఆయన జీవించిన జీవితము, మరియు సమస్తము, అది నీలో జీవిస్తుంది.

అయితే నీవు యింకనూ నీ సొంత జీవితము జీవించుచున్నట్లయితే, అప్పుడు నీవు నీ సొంత క్రియలను చేస్తావు. (హెబ్రీ 4:10-11), నీలో సందేహములు మరియు దేవుని వాగ్దానములను గూర్చిన నిరాశలు నీలో వున్నట్లయితే, అప్పుడు క్రీస్తు అక్కడ లేడు. క్రీస్తు నీలో జీవించుచున్నట్లయితే, మరియు ఆయన వాక్యమును ఆయన గుర్తిస్తాడు. మరియు ఆయన వాగ్ధానమును ఆయన నెరవేరుస్తాడు. చూడండీ? ఆయన చేస్తాడు (8)

మనము క్రీస్తులో వున్నప్పుడు మనము ఆత్మసంబంధమైన దీవెనలను కలిగి యున్నాము (ఎఫెసీ 1:3). క్రీస్తుకు బయట మనము ఉద్రేకములను కలిగి యుంటాము. క్రీస్తులో మనము సరియైన దీవెనలను కలిగియుంటాము, నటించే విశ్వాసములు కాదు, తయారుచేసుకున్న విశ్వాసములు కాదు, మెత్తలతోనే పరుపులను అలంకరణలు చేసుకొనుటకాదు. అయితే నీవు వాగ్ధాన భూమిలో లేకుండా. నీవు వాగ్దాన భూమిలో యున్నానని చెప్పుకొనుటకు ప్రయత్నించు వరకు, నీ పాపములు నిన్ను పట్టుకొనును, కానీ నీవు క్రీస్తు యేసులో వున్నప్పుడు ఆయన నీకు పరలోక శాంతిని వాగ్దానం చేసియున్నాడు. (యోహాను 14:27), పరలోకపు దీవెనలు, పరలోకపు ఆత్మ! సమస్తము నీదై యున్నది. (1 కొరింథీ 3:21-23), నీవు వాగ్ధాన భూమిలో యున్నావు. మరియు సమస్తము నీ పూర్తి స్వాధీనములో యున్నది. ఆమేన్. ఎంత రమ్యముగా యున్నది. (9)

వాక్యము నీతో నిలిచియున్నట్లయితే, అప్పుడూ నీవు వాక్యముతో ఒక అభిషేకించ బడిన వ్యక్తివై యున్నావు. "నా యందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకు ఏది ఇష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహించ బడును (యోహాను 15:7). అది నీలో యున్న క్రీస్తే యున్నాడు. ఈ యుగము యొక్క వాక్యమును అభిషేకించుచున్నాడు. వారు ఏ యుగములో జీవించియున్నప్పటికీ. (10)

సువార్తకు యోగ్యమైన జీవితమును నీవు జీవించు ఒకే మార్గము ఏమనగా సువార్తలోని ప్రతి భాగము, సువార్త దానికై అది నీలోనికి రానిమ్ము. మరియు ఆయన యొక్క వాగ్ధానము లను తిరిగి ప్రతిబింబింపనిమ్ము, అవి సత్యమని

ఋజువుచేయనిమ్ము, ఈ దినము యొక్క వాగ్దానములను సత్యమని ఋజువు చేయుటకుగాను దేవునినే నీలో నివసింపనిమ్ము. సరిగ్గా యేసు యోహానుతో చెప్పినట్లుగా, "యోహాను ఇప్పటికి అలాగు కానిమ్ము, అది సత్యము, మనము ఈ దినము యొక్క వర్తమానికులమై యున్నాము.. మరియు మనము తప్పక దేవుని నీతినంతయూ నెరవేర్చవలయును". (యోహాను 3:13,15). మరియు మనము ఈ దినము యొక్క క్రైస్తవులమై యున్నటైతే, యేసుక్రీస్తును మన హృదయములోనికి ఆహ్వానిద్దాము (యోహాను 1:12,13), మరియు ఆయన వాక్యమై యున్నాడు. దానిలో దేనిని తృణీకరించవద్దు, "అది సత్యమైయున్నది" అని చెప్పుము. ఎ మరియు దానిని నీ హృదయములో ఉంచుకొనుము మరియు నీమీద యున్న ఆత్మ యొక్క ఫలమును గమనించుము, అది ఆయన బైబిలులో చేసిన ప్రతి వాగ్దానమును నెరవేరుస్తుంది. దేవుడు ఆయన యొక్క వాక్యమును నెరవేర్చగోరుచున్నారు, మరియు నీ చేతులు, నా చేతులు తప్ప ఆయనకి చేతులు లేవు. నీ కన్నులు నా కన్నులు తప్ప ఆయనకి ఏ కన్నులు లేవు. నీ నాలుక మరియు నా నాలుక తప్ప ఆయనకి ఏ నాలుక లేదు. "నేను ద్రాక్షవల్లిని! మీరు తీగలై యున్నారు". (యోహాను 15:1-5), కొమ్మలు (తీగెలు) ఫలములు ఫలిస్తాయి. ద్రాక్షవల్లి కొమ్మలకు బలము నిస్తుంది. ఆ జీవితమే యోగ్యమైన జీవితమై యున్నది. (11)

ప్రతి సంఘశాఖ దానియొక్క సొంత జీవమును ఫలిస్తుంది. కానీ ఆ అసలైన ద్రాక్షావల్లి ఎన్నడైనా మరొక కొమ్మను వేసినట్లయితే మొదటిసారి అది చేసినట్లుగానే, అది ద్రాక్షలను కాస్తుంది. మరియు యేసు క్రీస్తు యొక్క జీవము ఎన్నడైనా మరొక విశ్వాసుల యొక్క శరీరమను కొమ్మ వేసినట్లయితే అది మొదటి కొమ్మ ఫలించినట్లుగానే అది ఫలము నిస్తుంది! వారు దాని వెనుక ఒక అపొస్తుల కార్యమును వ్రాస్తారు. అది నీలోని క్రీస్తు జీవమైయున్నది, స్వయముగా పరిశుద్ధాత్మ ద్వారా అది నీలోనికి ఎక్కించబడియున్నది. (12)

మరియు గుర్తుంచుకోండి, ఆయన శిష్యులతో వారు ఎంతమాత్రము బోధించవద్దనీ, ఏమియూ చేయవద్దనీ వారు ఆత్మయొక్క శక్తితో బయలు వెళ్ళువరకు ఆయన వారిని అడ్డగించి యున్నాడు. "పై నుండి మీరు శక్తిని పొందువరకు యెరూషలేములోనే నిలిచి యుండుడి. (లూకా 24:42-49),

చూడండి? నీవు, నీవు వెళ్ళుటకాదు, అది నీవు కాదు అది చివరకు నీవు కాదు దేవుడే వెళ్ళుటయై యున్నది. ప్రజలు యేసుక్రీస్తు యొక్క ప్రతిబింబమును నీలో చూడగలరు. తరువాత అప్పుడు ప్రజలు నమ్ముతారు, ఏలయనగా, అది నీవు యిక ఎంతమాత్రము కాదు కానీ అది ఆయనయై యున్నాడు. మరియు ఆయన ముందుగా ఎరిగియున్నవారందరినీ ఆయన పిలిచియున్నాడు (రోమా 8:30). వారు దానిని చూస్తారు. "నా గొర్రెలు నా స్వరమును ఎరుగును". (13)

మనము పెద్ద సమూహమును కలిగియుండవలసిన పనిలేదు. మనము పదివేల మందికి బోధింపవలసిన పనిలేదు. కనీసము మనము బోధించవలసిన పనిలేదు, మనము దేవుని యొక్క ప్రకటన బోర్డులుగా వుండవలెను (2 కొరింథీ. 3:1-3) ఎవరో ఒక యవ్వనస్తుని సువార్తతో ప్రభావితము చేయుటద్వారా నీ జీవితము ప్రారంభించబడలేదని నీవు ఎలా ఎరుగుదువు, తె॥త॥దారుడు వృద్ధులైన మీలో కొందరు, వృద్ధస్త్రీలైన మీరు క్రీస్తుకు పదివేల ఆత్మలను సంపాదించే యవ్వనస్తులతో సువార్త పొలములో మీరు పనిని ప్రారంభించండి. దానికి కారణము ఏమనగా అతడు నీలో క్రీస్తును చూచియున్నాడు. నీవే అది, నీవే సువార్త యొక్క సామాన్య శక్తితో నీవు అతనికి క్రీస్తును హాజరుపర్చియున్నావు.

అవును, క్రీస్తు మనకు అవసరమైయున్నాడని నేను తలుస్తాను. అవునండి. క్రీస్తును మనము చూచు ఒకే మార్గమేదనగా మన ప్రతిఒక్కరిలో ఆయన ప్రతిబింబించుట ద్వారానే. నేను క్రీస్తును నీలో చూస్తాను. నీవు నాలో ఆయనను చూస్తావు. ఆ విధముగానే మనము క్రీస్తును గమనిస్తాము. (14)

పాత సింధూర వృక్షము, నీవు నీ చుట్టూ శీతాకాలమంతటిగుండా ఆ ఆకులను కలిగియుంటావు. మరల వసంతకాలము వచ్చినప్పుడు, నీవు వెళ్ళి ఆ పాత ఆకులను ఏరుకొనవలసిన పనిలేదు. క్రొత్త జీవము తిన్నగా లోనికి రాగానే పాత ఆకులు రాలిపోతాయి, అది ఆ విధానములోనే యున్నది. క్రీస్తును హృదయము లోనికి రానిమ్ము. దానిలో మిగిలిన వాటన్నిటిపట్ల దానికై అది శ్రద్ధ వహిస్తుంది, అది నిజము. కేవలము క్రీస్తును హృదయము లోనికి తీసుకొనుము. అదే మిగిలిన వాటన్నిటిపట్ల శ్రద్ధ వహిస్తుంది! (15)

Reference:

[1] "Identified Christ of all Ages", (64-0409), par. E-23.
[2] "Influences" (64-0215), par. 26-29.
[3] "Israel In Egypt" (53-0325), par. 63-65.
[4] "Hebrews Chapter 5 & 6 " (57-0908M), par. 189/136-138
[5] "Identification" (63-0123), par. E-100.
[6] "Influence", (63-0112), par. E-14.
[7] "The First Seal", (63-0318), Seal's Book pg. 157.
[8] "He That Is In You" (63-1110E), par. 153+154+182+187+188.
[9] "Manifested Son's of God", (60-0518). par. 36.
[10] "We Have Seen His Star", (63-1216), par. 147.
[11] "Is Your Life Worthy Of The Gospel" (63-0630E), par. 272.
[12] "Christ Is The Mystery Of The God Revealed" (63-0728), pg. 144
[13] "Jesus Christ The Same" (63-0604), par. E-42.
[14] "Let Your Light So Shine Before Men" (61-0903), par. E-51.
[15] "Believest Thou This?" (50-0716), par. E-59.

Spiritual Building - Stone No. 2 (new 2010) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany.

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The seeds will go in newspapers, reading material, until every predestinated seed of God has heard it.“““(Bro. Branham in "Conduct-Order-Doctrine", pg.724).

Daniel Kattupalli
(P.O) Kuntamukkala, (Via) Mylavaram.
Krishna Dist, A.P., Pin-521 230.
Cell: 96033 51718

(First Print: May 2015, 1000 copies)